# ఓపెన్ యూనివర్సిటీ ఫీజు గడువు 22

హైదరాబాద్, న్యూస్‌లైన్: అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ యూజీ(బీఏ, బీకాం,బీఎస్సీ) కోర్సుల పరీక్ష ఫీజు చెల్లింపు గడువును మార్చి 22 వరకు పొడిగించారు. సకాలంలో పరీక్షల ఫీజు చెల్లించలేకపోయినవారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వర్సిటీ సూచించింది. పూర్తి చేసిన దరఖాస్తులను సంబంధిత అధ్యయన కేంద్రాల్లోనే ఇవ్వాలని పేర్కొంది.

**మే1 నుంచి పరీక్షలు:** మే 1వ తేదీ నుంచి వివిధ డిగ్రీ కోర్సుల తృతీయ సంవత్సర పరీక్షలు ప్రారంభమవుతాయి. మే 9 నుంచి 14 వరకు ద్వితీయ పరీక్షలు, మే 16 నుంచి 19 వరకు మొదటి సంవత్సరం పరీక్షలు నిర్వహిస్తారు. రోజూ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పరీక్షలు జరుగుతాయి.